జగిత్యాల: మాతా శిశు దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల: అన్నదానం చేస్తున్న తెలంగాణ జాగృతి నాయకుడు యుగంధర్, తదితరులు

మేడిపల్లి: పోరుమల్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పొంగిన అభిమానం

- జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలు
- కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు, జాగృతి నాయకులు

జగిత్యాల/కోరుట్ల/సారంగాపూర్/ మెట్‌పల్లి రూరల్/ మెట్‌పల్లి టౌన్/ రాయికల్/ కథలాపూర్/ మేడిపల్లి, మార్చి 13: జిల్లా వ్యాప్తంగా గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు, జాగృతి నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. ఆలయాల్లో పూజలు చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. కాగా, జగిత్యాలలోని ధరూర్ క్యాంపులో గల కోదండ రామాలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. అలాగే, మాతా శిశు దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, జగిత్యాలను అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్సీ కవితకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ప్రియాంక, కౌన్సిలర్ శివ కేసరి బాబు, బీఆర్ఎస్ నాయకులు సతీశ్, ఆనంద రావు, గంగాధర్, ఆనంద్ రావు, మల్లేశం, దామోదర్ రావు, గంగా రెడ్డి, వెంకటేశ్వర్ రావు, ఎన్ గంగాధర్, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, శివ ప్రసాద్, వేణుమాధవ్, శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, షఫీ, సన్నిధ్ రావు, హరీశ్, ముత్తయ్య, మోహన్‌రాజు, ప్రశాంత్, రమేశ్, ప్రణయ్, భగవాన్, శేఖర్, మహేశ్, లక్ష్మి, స్పందన, లక్ష్మి పాల్గొన్నారు. జగిత్యాలలో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, మాజీ సర్పంచులు బుర్ర ప్రవీణ్, తిరుపతి, నాయకులు గంగాధర్, ప్రణయ్, మనోజ్, చరణ్, హరికృష్ణ, సల్మాన్, షబ్బీర్, అనిల్, హర్షిత్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో జాగృతి నాయకుడు కొండ యుగంధర్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు మహ్మద్ జావీద్, రాజేందర్ రావు, రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు. సారంగాపూర్ మండలంలోని దుబ్బ రాజన్న ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు రాజు, సత్యం రావు, గంగారెడ్డి, ప్రసాద్, హలీం, జలంధర్, జగన్, గంగాధర్, శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ మెరుగు రాజేశం, బీఆర్ఎస్ నాయకులు సుమన్ గౌడ్, కిషన్, రామచంద్రం ప్రత్యేక పూజలు చేశారు. రాయికల్‌లోని హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. అల్లీపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బర్కం మల్లేశ్, ఎలిగేటి అనిల్ కుమార్, తురగ శ్రీధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి, మండల ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్‌రావు, మహేశ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సాయికుమార్, మహేందర్, వేణు, రాజేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు తెలంగాణ జాగృతి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. జాగృతి నాయకులు ఎండీ జావిద్, యుగంధర్, రమేశ్, లత, రాధ పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్ పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్, రాజేందర్, గంగారెడ్డి, రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు ఈర్నాల సంపత్‌కుమార్, మకిలి దాస్, మిట్టపెల్లి భూమారెడ్డి, నాయకులు జలేందర్ గౌడ్, మధు, సాయికుమార్, శేఖర్, రాజేందర్, మల్లేశ్, రాములు, కృష్ణ, మల్లేశ్‌గౌడ్, వెంకటేశ్, రాజేందర్, లక్ష్మణ్, శ్యామ్, ప్రభురావు, వెంకటేశ్, రాకేశ్, రాజేందర్‌రావు, పరమేశ్, కరుణాకర్, ప్రవీణ్, ఏసు పాల్గొన్నారు. కథలాపూర్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు గంగు, నాగేశ్వర్‌రావు, శంకర్, శ్రీధర్, శ్రీనివాస్, చారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.

రాయికల్: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సారంగాపూర్: బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్: విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు జగన్‌గౌడ్

కథలాపూర్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 13: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. పట్టణంలోని పలు కాలనీల్లో, విద్యా సంస్థల్లో గురువారం ప్రజలు, విద్యార్థులకు మున్సిపల్ అధికారులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ముజీబ్, అశోక్, నరేశ్, నర్సయ్య, ప్రిన్సిపాల్ మహర్షి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

*Parveen D/o Ibrahimmuddin (Old Name), H.No. 10-5-11, B.Y. Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Parveen Sulthana D/o Ibrahimmuddin(New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బయోటెక్నాలజీ కోర్సు ప్రారంభించాలి

జగిత్యాల/కొడిమ్యాల, మార్చి 13: కొండగట్టు జేఎన్‌టీయూలో 2025-26 విద్యా సంవత్సరంలోనే బీటెక్ బయోటెక్నాలజీ కోర్సును ప్రారంభించాలని వీసీ ప్రొఫెసర్ కిషన్‌కుమార్ రెడ్డిని జిల్లా వాసులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మునీందర్, రాజేందర్ గౌడ్, రమేశ్ పటేల్, తదితరులున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి స్థల పరిశీలన

మెట్‌పల్లి, మార్చి 13: మెట్‌పల్లి పట్టణానికి మంజూరైన ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కోసం అర్బన్ హౌసింగ్ కాలనీలోని డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలో గల ఖాళీ స్థలాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ గంగనర్సయ్య, మున్సిపల్ కమిషనర్ మోహన్ ఉన్నారు.

ప్రతిభావంతురాలికి సత్కారం

మల్లాపూర్, మార్చి 13: మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్‌గా ఎంపికైంది. కాగా, నవ్యను బుధవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆదిరెడ్డి, సురేశ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా జగిత్యాల

జగిత్యాల రూరల్, మార్చి 13: జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. తక్కళ్లపల్లి గ్రామంలో పల్లె దవాఖాన భవన నిర్మాణానికి గురువారం ఆయన స్థల పరిశీలన చేశారు. భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన హనుమాన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. హనుమాజీపేట-బాలపెల్లి గ్రామాల మధ్య చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, దశరథ రెడ్డి, బాల ముకుందం, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, విక్రమ్, రమణా రెడ్డి, కృష్ణ, సతీశ్, నరేశ్, రాం శంకర్, ప్రవీణ్ రావు, మోహన్ రెడ్డి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి జరిమానా

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 13: సామాజిక మాధ్యమాల ద్వారా దూషిస్తూ, అసత్య ప్రచారం చేసిన కేసులో నిందితుడికి రూ. 5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిర్మలాపూర్‌కు చెందిన ఎరవేణి రమేశ్‌పై అదే గ్రామానికి చెందిన నజీర్ సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడంతో పాటు దూషించాడు.రమేశ్ ఫిర్యాదు మేరకు నజీర్‌పై గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో ఆధారాలు సమర్పించగా గురువారం న్యాయమూర్తి వినీల్ కుమార్ నిందితుడు నజీర్‌కు రూ. 5 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తి రిమాండ్

పెగడపల్లి, మార్చి 13: బతికపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కారుతో ఢీకొట్టి ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ పంగ రాజయ్యను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. గ్రామానికి చెందిన సయ్యద్ సర్వర్ పాషా, జాకీర్ పాషా, లెక్కల విజయ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, ధర్మపురి మండలం తిమ్మాపూర్‌కు చెందిన పంగ రాజయ్య నిర్లక్ష్యంగా కారు నడుపుకొంటూ వచ్చి ఢీకొట్టగా, ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. చికిత్స పొందుతూ సయ్యద్ సర్వర్ పాషా బుధవారం ఉదయం, జాకీర్ పాషా బుధవారం రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. విజయ కాలు విరిగి దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు వివరించారు. కారు డ్రైవర్ రాజయ్యను మల్యాల సీఐ నీలం రవి సమక్షంలో విచారణ జరిపి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కొడిమ్యాల, మార్చి 13: మండలంలోని పూడూర్‌లో గల మానేరు హైస్కూల్ వార్షికోత్సవం గురువారం వెంకటాయిపల్లిలోని ఎల్‌కే గార్డెన్‌లో 'దరోహర్-2025' పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ఎస్సారార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ సునీతారెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విద్యా సంస్థల అధినేత అనంతరెడ్డి, తదితరులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టౌన్, మార్చి 13: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి అఖీమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఏబీవీపీ నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇన్‌చార్జి నిఖిల్, జశ్వంత్, ప్రణీత్ పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కోరుట్ల రూరల్, మార్చి 13: పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోధ్యాయుడు అంబటి వెంకట్‌రాజం సూచించారు. జోగిన్‌పల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం గ్రామాభివృద్ధి కమిటీ, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సంయుక్తాధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదు గంగాధర్, భూమారెడ్డి, రాజశేఖర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

మేడిపల్లి, మార్చి 13: బీసీ సాధికారత సంఘం భీమారం మండలాధ్యక్షుడిగా సుధవేని భూమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు స్వామిని నియమిస్తూ రాష్ట్ర బీసీ సాధికారత సంఘం గౌరవాధ్యక్షుడు కొండ దేవయ్య నియామక పత్రాలు అందజేశారు. కాగా, సుధవేని భూమేశ్‌గౌడ్, శనిగరపు స్వామిని గురువారం రాష్ట్ర బీసీ సాధికారత సంఘం గౌరవాధ్యక్షుడు కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ శాలువాతో సన్మానించారు. తమ నియామకానికి కృషి చేసిన కొండ దేవయ్య, పొలాస నరేందర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్టు చేయడం సరికాదు

కథలాపూర్, మార్చి 13: దళితబంధు పథకం నిధుల విడుదల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌ను అరెస్టు చేయడం సరికాదని సంఘం నియోజకవర్గ నాయకులు మండిపడ్డారు. కథలాపూర్‌లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే దళితబంధు నిధులు వెంటనే విడుదల చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ సమావేశంలో దళితబంధు సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు తీట్ల శంకర్, మండలాధ్యక్షుడు నల్ల గంగాధర్, నాయకులు ఓంకార్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ వేడుకలు

జగిత్యాల టౌన్/ మారుతీనగర్/మల్లాపూర్/రాయికల్/ కోరుట్ల/ మేడిపల్లి/ మెట్‌పల్లి టౌన్, మార్చి 13: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో గురువారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులు, సిబ్బంది హోలీ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్‌కు రంగులు పూసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని టవర్ సర్కిల్ వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో గురువారం రాత్రి 7 గంటలకు కామదహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని సభ్యులు వేముల సంతోష్, సంతోషాచారి, ఏసీఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, అంకర్ సుధాకర్, చిట్ల గంగాధర్, వీరబత్తిని అనిల్, గాజోజు సంతోష్, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

జగిత్యాల, మార్చి 13: జిల్లాల్లో ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో ఈనెల 15 నుంచి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఏఐ ద్వారా సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గురువారం ఆయన విద్యాశాఖ సంచాలకుడు నర్సింహారెడ్డితో కలిసి ఏఐ ద్వారా విద్యాబోధనపై కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, గత నెలలో పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాల్లో ప్రారంభించామని, మంచి ఫలితాలు వచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏఐ ద్వారా సులభతరంగా విద్యా బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

19లోగా సమావేశాలు పూర్తి చేయాలి

జగిత్యాల, మార్చి 13: ఓటరు జాబితాల సవరణ, ఇతర అంశాలపై ఈనెల 19వ తేదీలోగా వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గురువారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, మార్చి 13: మెట్‌పల్లి అసిస్టెంట్ స్టేషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన చర్లపల్లి ఆనంద్‌గౌడ్‌కు గురువారం మెట్‌పల్లి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రామాగౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ, మారుతి, సుభాష్, శంకర్, రాజు, వెంకట్ ఉన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 13: కూతురు (బాలిక)తో అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష , రూ. 5000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నీలిమా గురువారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేకల స్వామి అనే వ్యక్తి తన కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు ఆధారాలు సమర్పించగా పీపీ, కోర్టు డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పీపీ రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ చిరంజీవి, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేశ్, కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్ కుమార్‌ను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

అవగాహన కల్పించాలి

కథలాపూర్, మార్చి 13: కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన సంపూర్ణ సురక్ష కేంద్రం గురించి గ్రామాల్లోని ప్రజలకు వైద్యసిబ్బంది అవగాహన కల్పించాలని వైద్యాధికారులు వినోద్, సింధూజ పేర్కొన్నారు. కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కేంద్రంలో ఏయిడ్స్ బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు అన్ని రకాల పరీక్షలు చేస్తారనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో సంపూర్ణ సురక్ష కేంద్రం కౌన్సిలర్ మల్లికార్జున్, మేనేజర్ సంతోష్, సూపర్‌వైజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

జగిత్యాల, మార్చి 11: జిల్లా కేంద్రంలోని 29, 30వ వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరిశీలించారు. ఇక్కడ మున్సిపల్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, నాగయ్య, మాజీ కౌన్సిలర్ రామ్‌కుమార్, తదితరులున్నారు. అలాగే, నూకపల్లిలోని సరస్వతి గుట్టపైన డబుల్ బెడ్రూం ఇండ్లకు తాగునీటి సరఫరా కోసం చేపడుతున్న వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి పరిశీలించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, కమిషనర్ చిరంజీవి, డీఈ జలందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నవీన్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం, మార్చి 13: పట్టణంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి గుండా రాకేశ్, కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్, మర్రి భాస్కర్, శ్రీనివాస్‌రావు, గంగాధర్, అరుణ్‌దీప్‌గౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే, ఇబ్రహీంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీమ్ఎస్ఎంఎఫ్, మెట్‌పల్లి శాస్త్రీ యువజన సంఘం సంయుక్తాధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ ఎస్ఎంఎఫ్ అఖిల్, మెట్‌పల్లి శాస్త్రీ యువజన సంఘం సభ్యులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం

కోరుట్ల, మార్చి 13: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో గల కిడ్నీ డయాలసిస్ సెంటర్‌లో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం నిర్వహించారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి ఆధ్వర్యంలో డయాలసిస్ బాధితులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినోద్‌కుమార్, శ్రీనివాస్, గంగాధర్, ఆరోగ్య మిత్ర శ్రీనివాస్, డయాలసిస్ ఇన్‌చార్జి రామకృష్ణ, టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌కు వినతి

కోరుట్ల, మార్చి 13: పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో ఇటీవల గొడవల కారణంగా తొలగించిన పానీపూరి బండిని అదే స్థలంలో నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ మేనేజర్ క్రాంతికి గురువారం నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ ఎన్‌హెచ్ఎఫ్ పట్టణాధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్, సంఘం సభ్యులు ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ధర్మపురి, మార్చి 13: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆలయంలో గురువారం ఉదయం యాజ్ఞాచార్యులు, వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పట్టు నామాలు, కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్